క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

అబ్దుల్లాపూర్‌మెట్: విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా అబ్దుల్లాపూర్‌మెట్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. బాటసింగారం ఫీడర్ పరిధిలోని ఇనాంగూడ, జాఫర్‌గూడ, కార్తీక్‌హోమ్స్, యశోదానగర్‌కాలనీ, డీపీఎస్ స్కూల్, నోవా కాలేజ్ తదితర ప్రాంతాల్లో సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విద్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఫరీద్

ఆమనగల్లు: సీఎం హామీలను అమలు చేయనందున సోమవారం కల్వకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఫరీద్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ఆమనగల్లులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రభుత్వాస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తున్నా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని చెప్పారు.

సీఐ మన్మోహన్ బాధ్యతల స్వీకరణ



అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ సీఐగా మన్మోహన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన స్వామి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎల్బీ నగర్ సీసీఎస్ విభాగంలో సీఐగా పనిచేస్తున్న మన్మోహన్‌ను సీపీ బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఐ మన్మోహన్ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా, నేరరహిత ప్రాంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. నూతన సీఐకి ఎస్ఐలు మన్మథకుమార్, కరుణాకర్‌రెడ్డి, కిషన్‌నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎస్ఐలు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

ప్రిన్సిపాల్ ఆనంద్

షాద్‌నగర్‌టౌన్: విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సిపాల్ ఆనంద్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆలోచన విధానంలో మార్పులు రావాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వారిలో సృజనాత్మకతను పెంపొందించేందుకు అనే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా చదువుల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, సుధాకర్, రఘు, శ్రీధర్, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన లండం చంద్రయ్య రూ.50 వేల విరాళం అందించారు. చెన్నకేశవస్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆలయ నిర్వాహకులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోరటి నర్సింహ, దేవేందర్, చెన్నకేశవులు, జగన్, రామలింగయ్య, శ్రీను, నర్సింహ, యాదగిరి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

మేయర్ చిగురింత పారిజాత

బడంగ్‌పేట్: నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపునకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని మేయర్ చిగురింత పారిజాత అన్నారు. 31వ డివిజన్‌లోని శ్రీవిద్య టౌన్‌షిప్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆదివారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతీ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇంటింటికీ నిఘా నేత్రాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను కట్టడి చేయొచ్చని తెలిపారు. కాలనీల్లో బిగించిన కెమెరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేస్తే బాగుంటుందన్నారు. అనంతరం డివిజన్‌లోని గ్రీన్‌రిచ్ కాలనీలో పర్యటించి, ప్రజలతో మాట్లాడారు. స్థానిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, బాలునాయక్, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొలన్ తిరుపతిరెడ్డి, నాయకులు ఎర్ర జైహింద్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, నారాయణగౌడ్, రవిందర్‌రెడ్డి, మనోహర్, శ్రీనివాస్, రాముగౌడ్, రాజేందర్‌రెడ్డి, యాదయ్య, నరహరిగౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అక్రమ దందా

- గిరిజనుల కళ్లుగప్పి మట్టి తవ్వకాలు
- నాలుగు టిప్పర్లు, ఓ జేసీబీని అడ్డుకున్న తండావాసులు
- పోలీసులకు ఫిర్యాదు



పోతురాజుకుంటలో అక్రమంగా చేపట్టిన మట్టి తవ్వకాలు

తలకొండపల్లి: నూతన ఇంటి నిర్మాణాల పునాది లెవలింగ్‌కు, కృత్రిమ ఇసుక తయారీకి, ఇటుక బట్టీలకు మట్టి అవసరం ప్రధానం. దీంతో మార్కెట్లో మట్టికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో అక్రమార్కుల కన్ను ప్రభుత్వ చెరువులపై పడింది. రాత్రిళ్లు జేసీబీలతో మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా తరలించి రెండుచేతులా అక్రమార్జనను ఆర్జిస్తున్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమార్కులు సంబంధిత అధికారులు కుమ్మక్కైనందునే ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

వాహనాలను అడ్డుకున్న గిరిజనులు

మండల పరిధిలోని కోరింతకుంట తండా శివారు ప్రాంతంలోని సర్వే నెంబర్ 157లో ఏడెకరాల ప్రభుత్వ భూమిలో పోతురాజుకుంట ఉంది. ఈ కుంటలో మట్టి తరలించి సొమ్ము చేసుకోవాలని అక్రమార్కులు ప్రణాళికలు రచించారు. అనుకున్నదే తడవుగా నాలుగురోజులుగా రాత్రి 11గంటల నుంచి తెల్లవారు జామున 4గంటల వరకు జేసీబీలతో మట్టిని తవ్వి టిప్పర్లలో నింపి హైదరాబాద్, తదితర పట్టణాలకు తరలిస్తున్నారు. ఒక్కో టిప్పర్ మట్టి రూ.20వేల నుంచి రూ.30వేల వరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ఇదే చెరువులో ఉపాధిహామీ కూలీలు వంద మంది వరకు పని చేస్తున్నారు. శనివారం ఉదయం వెళ్లి చూసేసరికి తాము పని చేసిన ఆనవాళ్లు ఏ మాత్రం కన్పించడం లేదు. చేసిన పనులకు కూలీ డబ్బులు రావని.. పెద్ద మొత్తంలో నష్టపోతామని కూలీలు వాపోయారు. ఈ విషయాన్ని తండావాసులకు చెప్పారు. వారు వచ్చి కుంట ప్రాంతాన్ని పరిశీలించారు. ఎవ్వరో రాత్రి వేళ మట్టిని తరలిస్తున్నారని నిఘా వేసి కాపు కాశారు. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో జేసీబీలతో మట్టిని తవ్వి టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. దీంతో కాపుకాసిన తండావాసులు 4 టిప్పర్లు, ఒక్క జేసీబీని పట్టుకుని పోలీసులకు సమాచారమందించారు. టిప్పర్లును పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు తండావాసులు తెలిపారు.

హక్కుల సాధనకు పోరాడాలి

ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివ



మాట్లాడుతున్న శివ

తలకొండపల్లి: ఉద్యమ పంథాన్ని మార్చుకుని హక్కుల కోసం పోరాడాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా కన్వీనర్ తడుం కిరణ్ సహకారంతో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్‌ల అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ పిలుపు మేరకు తిరుపతిలో నిర్వహించిన జాతీయ సదస్సులో తీసుకున్న మిషన్ 50 రోజుల కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు పాల్గొని 100 గ్రామాలు సందర్శించాలన్నారు. ప్రతీ గ్రామంలో అన్ని విభాగాల కమిటీల నిర్ణయాలను చేపట్టాలన్నారు. ఈ నెల 25 నుంచి జూన్ 15 వరకు కొనసాగించాలన్నారు. 50 రోజుల్లో ఉద్యమ లక్ష్యాలను నెరవేర్చాలన్నారు. ప్రతీ గ్రామంలో చైతన్య సదస్సులు నిర్వహించి ఉద్యమ పునఃనిర్మాణాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి బాబు, మాదిలేటి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్లు నర్సింహ, రమేశ్, కిరణ్, కృష్ణ, సురేశ్, శ్రీను, శ్రీకాంత్, శివ కృష్ణ, కిరణ్‌పూలే, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గోదాం నిర్మాణంతో రైతులకు మేలు

ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

తలకొండపల్లి: గోదాంల నిర్మాణంతో రైతులకు మేలు చేకూరుతుందని ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ బక్కి కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని చంద్రధనలో విలేకరులతో మాట్లాడుతూ.. మండల కేంద్రంలో గోదాం నిర్మాణానికి నాబార్డు నుంచి రూ.75లక్షల నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ నిధులతో వెయ్యి మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న గోదాం నిర్మించనున్నట్లు చెప్పారు. గోదాంలో ధాన్యం నిల్వ చేసుకుని మార్కెట్‌లో ధర ఉన్నప్పుడే అమ్ముకునే వీలుంటుందన్నారు. దళారులను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదన్నారు.

యువతతోనే సమాజాభివృద్ధి



విజేతలతో వెంకటేశ్‌గుప్తా, హన్మానాయక్

సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్: సమాజాభివృద్ధికి యువతే ప్రధానమని సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్ అన్నారు. అంబేడ్కర్, పూలే జయంత్యుత్సవాల సందర్భంగా అంబేడ్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు సిద్ధిగారి దాస్ ఆధ్వర్యంలో పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా బహుమతి ప్రదానోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విజేతగా నిలిచిన సర్దార్‌మల్లభాయ్ పటేల్ జట్టుకు రూ.25వేల నగదు, రన్నరప్‌గా నిలిచిన శివాజీ జట్టుకు రూ.10వేల నగదు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయుల ఆశయ సాధనకు యువత కృషి చేయాలన్నారు. ప్రతీ ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, హనుమాన్ యూత్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు విష్ణు, రవి, జగన్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, మహేశ్, రాజేశ్, శేఖర్, రవి, అనిల్, మణికంఠ, జగన్‌యాదవ్, భానుకిరణ్, దేవేందర్‌గౌడ్, నాగార్జున క్రీడాకారులున్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి

కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తదితరులు

ఆమనగల్లు: గ్రామాల అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు. దేశంలో పంచాయితీ రాజ్ వ్యవస్థ పటిష్టంగా అమలవుతోందని ఆయన చెప్పారు. పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్స్‌లో ఆదివారం గౌతమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంచాయితీరాజ్ వ్యవస్థపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ వ్యవస్థపై రూపొందించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అంతకుముందు ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలకు చెందిన ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లను గౌతమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో మూడంచల పంచాయితీరాజ్ వ్యవస్థ అమలవుతోందని చెప్పారు. పంచాయితీరాజ్ వ్యవస్థ పటిష్టత కారణంగానే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో స్థానిక సంస్థలు ఎనలేని కృషి చేస్తున్నాయని ఆయన వివరించారు. భారతదేశం యొక్క ఆత్మ పల్లెలలోనే ఉందని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు అనురాధ, జర్పుల దశరథ్‌నాయక్, ఆమనగల్లు వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్, లచ్చిరాంనాయక్, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, శంకర్, లలిత జోతయ్య, లక్ష్మణ్, తులసీరాం నాయక్, శ్రీనయ్య, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎల్ఎన్‌రెడ్డి, గౌతమ్ ఫౌండేషన్ అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రజినీకాంత్, సభ్యులు రవీందర్‌రెడ్డి, కృష్ణ, శ్రీనివాసులు, కిరణ్, రమేశ్, గణేశ్, సాయికుమార్, పరశురాం, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈటల దిష్టిబొమ్మ దహనం



రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తలకొండపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ నుంచి పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి రూ.25కోట్లు తీసుకున్నట్లు ఈటల రాజేందర్ ఆరోపించారు. ఈ వాఖ్యలపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ ఎదుట ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజేందర్ క్షమాపణ చేప్పేంతవరకు ఆయన వెంట పడతామని హెచ్చరించారు. ఈటల వెంటనే తన ఆరోపణలను వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌తో లాలూచి పడే రక్తం రేవంత్‌రెడ్డిలో లేదన్నారు. కేసీఆర్‌తో కొట్లాడుతున్న రేవంత్‌పై నిందలు వేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ ఇన్‌చార్జి అజీం, డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జి రవీందర్‌యాదవ్, మండల అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, ఆరీఫ్, రమేశ్, అనిల్, చంద్రారెడ్డి, వెంకట్, నరసింహారెడ్డి, వినోద్, గణేశ్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు జగదీశ్వర్

ఇబ్రహీంపట్నం రూరల్: యువత, విద్యార్థులకు బీఆర్ఎస్వీ అండగా ఉంటుందని సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ అన్నారు. ఆదివారం ఆయన కప్పపహాడ్ గ్రామంలో సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. మే 9న మంచిరెడ్డి ప్రశాంత్ కుమారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భగీరథ సాగర్, నాయకులు జలంధర్, శ్రీరామ్‌యాదవ్, ధ్రువకుమార్, శివ, వీరస్వామి, శంకర్, అంజయ్య, శేఖర్, శ్రీనాథ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో 'బలగం'



పిల్లిగుండు తండాలో బలగం సినిమా ప్రదర్శన

కడ్తాల్: మండల పరిధిలోని కొండ్రిగానిబోడ్ తండా, పెద్దారెడ్డి చెరువు తండా, పిల్లిగుండు తండాల్లో మూడు రోజులుగా ప్రదర్శించిన బలగం సినిమాకు ప్రజల నుంచి విశేష ఆదరన లభిస్తోంది. ఆయా తండాల్లో బీఆర్ఎస్ నాయకులు బిక్కు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక గిరిజన ప్రజానీకం కోసం డిజిటల్ ప్రొజెక్టర్ ద్వారా బలగం సినిమా ప్రదర్శించారు. కుటుంబ విలువలు తెలిపే ఇలాంటి సినిమాలు మళ్లీ రావాలని ప్రజానీకం ఆకాంక్షించారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిషన్‌గౌడ్



మాట్లాడుతున్న కిషన్‌గౌడ్ తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: బీఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్ ఈ నెల 25న పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ కమిటీల నాయకులు హాజరవ్వాలని కోరారు. సమావేశానికి బయలుదేరే ముందు మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 9గంటలకు పార్టీ జెండా ఆవిష్కరించి ర్యాలీగా బయలుదేరారన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోటా వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కోటా లక్ష్మారెడ్డి, నాయకులు బొడిగె జగదీశ్‌గౌడ్, బుర్ర జ్ఞానేశ్వర్‌గౌడ్, గుండె రవీందర్, చెరుకు భాస్కర్‌గౌడ్, మొగుళ్ల జీవన్‌రెడ్డి, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

ఇబ్రహీంపట్నం: బీఆర్ఎస్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కృపేశ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, ఆపార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు కోరారు. ఆదివారం ఆయన పట్టణంలోని విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 25న నిర్వహించే సమ్మేళనానిని ప్రతీ గ్రామం నుంచి 50 మంది కార్యకర్తలు పాల్గొనే విధంగా చూడాలన్నారు. పార్టీ అనుబంధ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షులు భరత్‌రెడ్డితోపాటు రాష్ట్ర నాయకులు రాంరెడ్డి, నర్సింహారెడ్డి, మైసయ్య, నర్సింహ, శ్రీరామ్, భగీరథసాగర్, గోపాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగం కార్యదర్శిగా సత్యంగౌడ్



నియామకపత్రాన్ని అందుకుంటున్న సత్యంగౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్: రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా కార్యదర్శిగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామానికి చెందిన దేశారం సత్యంగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఉత్తర్వులు జారీచేసి ఆయనకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లం వెంకటేశం, కోనూరు నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడికి పరామర్శ

ఆమనగల్లు: పట్టణ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వస్పుల రవీందర్ తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయన్ను ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నాయకులు రూపం వెంకట్‌రెడ్డి, జంతుక అల్లాజీ, శివ, సతీశ్ తదితరులు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న సత్యం

ఆమనగల్లు: మండల పరిధిలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన బారయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు ఎగిరిశెట్టి సత్యం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి భార్య లక్ష్మమ్మకు రూ.4 వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటమ్మ, నాయకులు సాయిలు, జంగయ్య, అర్జున్‌రావ్, పర్వతాలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి ఎమ్మెల్సీ నివాళి

పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, కేవీఎన్ఆర్ యువసేన అధ్యక్షుడు బాబా తండ్రి గఫార్(78) శనివారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పరామర్శించారు. అంతకుముందు గఫార్ భౌతికకాయానికి ఎమ్మెల్సీ నివాళి అర్పించారు. ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్ నాయకులు ఉన్నారు.

బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకం

వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం రాష్ట్ర కార్యదర్శి శివకుమార్



బసవేశ్వరుడి జయంత్యుత్సవాల్లో పాల్గొన్న వీరశైవ లింగాయత్‌లు

ఇబ్రహీంపట్నం: బసవేశ్వరుడి బోధనలు స్ఫూర్తిదాయకమని వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి శివకుమార్ అన్నారు. ఆదివారం మహాత్మా బసవేశ్వర జయంతి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో స్థానిక చెరువుకట్టపైనున్న బసవేశ్వరుడి విగ్రహానికి పూజలు చేశారు. భవాని నాగలింగేశ్వర స్వామి అలయంలో బసవేశ్వరుని చిత్రపటాన్ని ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి ఆనందప్ప, కిరణ్, కుమార్, గిరిధర్, సిద్ధప్ప, రవి, శంకరప్ప, భిక్షపతి, యాదప్ప, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి శెట్టి సుభాషిని, ప్రియాంక, వర్షిత, రాచ కుమారి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్.. పేదలకు వరం

బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భాస్కర్‌రెడ్డి

కడ్తాల్: సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గూడూరు భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని గానుగుమార్లతండాకు చెందిన ఎం.లక్ష్మణ్‌కు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్‌ఫండ్‌నుండి రూ.2లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధితుడికి భాస్కర్‌రెడ్డి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, నాయకులు బిక్కునాయక్, జహంగీర్‌అలీ, చందోజీ, దయాకర్‌రెడ్డి, రాజునాయక్, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం

తలకొండపల్లి: పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని మాజీ ఎంపీపీ శ్రీనివాసు యాదవ్ అన్నారు. చంద్రధనకు చెందిన మొక్తాల యాదగిరికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.36వేల సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆదివారం శ్రీనివాసుయాదవ్ వెల్జాల్‌లో బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ముజీబర్ రహ్మాన్, శ్యామ్, యాదయ్య, గణేశ్, శ్రీకాంత్, సాయి, మాజీ సర్పంచ్ రాములు, వెంకటేశ్, జంగయ్యాగౌడ్, మల్లేశ్, శేఖర్ పాల్గొన్నారు.



కడ్తాల్: చెక్కు అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి, నాయకులు